నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 22 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## ఏపీ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం



వైసీపీ పాలనలో జాప్యం - కొత్త ప్రభుత్వం అభివృద్ధి బాటలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి వెంకటాచలం మండలం కాకుటూరులో రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.

వివరాలు 08లో

కుంభమేళాలో గుబాళించిన

## నెల్లూరీయుల సేవలు



ప్రపంచమంతా కుంభమేళా వైపు చూస్తుంది.. ఒకరు కాదు.. వెయ్యి కాదు.. ఏకంగా 50 కోట్ల మంది. భక్తులు రాక ఒక ఎత్తయితే.. అఘోరాలు, నాగ సాధువులు, సాధు సంతులు, ఋషి పుంగవులు రాకతో ప్రయాగ రాజ్ పులకించిపోయింది. అన్ని కోట్ల మందికి వసతి సౌకర్యం, భోజనం ఏర్పాట్లు భక్తులను అబ్బుర పరిచాయి. నెల్లూరీయుల భక్తి భావజాలంతోపాటు, సేవా భావం తొణికిసలాడింది.

8లో

దాతృత్వం చాటుకున్న

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**మహిళా భక్తులకు 'వాయనం' వితరణ**



నెల్లూరు, మేజర్‌న్యూస్ : శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలలో పాల్గొనే మహిళా భక్తులకు కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పసుపు, కుంకుమ, రవిక, గాజులు, పసుపు దారం వితరణగా ఇస్తామని ప్రకటించారు. సనాతన సాంప్రదాయాన్ని పాటిస్తూ ముక్కంటేశ్వరుడి సన్నిధికి వచ్చే వేలాది మహిళా భక్తులకు 'వాయనం' అందించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దాతృత్వాన్ని మహిళలతోపాటు ఆలయ పాలకవర్గం ప్రశంసించారు.



## చేతిరాత పట్టు.. మార్కులు కొల్లగొట్టు!

పరీక్ష రాసే విద్యార్థుల చేతిరాత బాగుంటే మూల్యాంకనం చేసేవారికి సులభంగా అర్థమవుతుంది. ఫలితంగా మంచి మార్కులు వేస్తారు. చేతిరాత బాగా లేకపోతే మూల్యాంకనం చేసే వారికి సమాధానం అర్థం కాకుంటే ఒక మార్కు లేదా అర మార్కు తగ్గే అవకాశం ఉంటుంది. ఇది టోటల్ మార్కులపై ప్రభావం చూపి ర్యాంకు తగ్గే అవకాశం ఉంటుంది. విద్యార్థులు చేతిరాతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వచ్చే మార్చి ఒకటి నుంచి ఇంటర్ పరీక్షలు.. అలాగే మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

- పరీక్షల్లో చేతిరాత కూడా ముఖ్యం
- టెన్త్, ఇంటర్ విద్యార్థులకు నేర్చేందుకు ఇది సరైన సమయం
- దస్తూరిపై సాధన చేయాలంటున్న నిపుణులు

జలదంకి, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1 నుంచి ప్రారంభం కాగా 20 వరకు జరగనున్నాయి. అలాగే 10వ తరగతి పరీక్షలు మార్చి 17 నుండి 31 వరకు జరగనున్నాయి. పరీక్షలకు కేవలం ఇంటర్ విద్యార్థులకు పది రోజులు పదవ తరగతి విద్యార్థులకు 25 రోజుల సమయం మాత్రమే ఉన్నందున విద్యార్థులు ప్రతిరోజు అరగంట చేతిరాతపై సాధన చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పరీక్షల్లో చేతిరాత ఎలా ఉండాలో మాటల్లోనే నిపుణుల మాటల్లోనే.. విద్యార్థుల ఆన్సర్ షీట్‌లో సమాధానాలను స్పష్టంగా రాయాలి. నాలుగు వైపులా

-2లో



## 2027 నాటికి దగదర్తి ఎయిర్‌పోర్టు పూర్తి



- ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులతో కలిసి భూముల పరిశీలన
- దగదర్తి వద్ద విమానాశ్రయం ప్రాధాన్యాన్ని వివరించిన ఎంపీ
- పరిశీలనలో పాల్గొన్న ఎంపీ బీద మస్తాన్‌రావు, కలెక్టర్, ఎమ్మెల్యే

దగదర్తి, మేజర్‌న్యూస్ : రాబోయే 2027 నాటికి దగదర్తి విమానాశ్రయం పూర్తి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాకు దగదర్తి విమానాశ్రయం చాలా ముఖ్యమని ఆయన వెల్లడించారు. శుక్రవారం

-మిగతా 2లో




## పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు

**20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్**

నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ : భారత ప్రధాని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలలు కంటున్న వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా వివిధ పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం నగరంలోని జెడ్పీ సమావేశం హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి సమీక్షించారు. భారతదేశాన్ని విశ్వగురుగా తీర్చిదిద్దే క్రమంలో అమలు చేయాల్సిన విధానాలు, వాటి ద్వారా భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. అనంతరం 20 సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్

-మిగతా 2లో

### గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు

# కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కంట్రోల్ రూమ్ నెంబర్ : 0861 2331261**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 23న ఆదివారం జరుగబోవు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 మెయిన్ పరీక్షలు సక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయభాస్కర్ రావు తెలిపారు. ఆదివారం ఉదయం 10:30 నుండి 12:30 వరకు పేపర్ -1 పరీక్ష, తిరిగి మధ్యాహ్నం 3 నుండి 5:30 వరకు పేపర్ -2 పరీక్ష జరుగుతుందని, జిల్లాలోని 7 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్లో 22, 23వ తేదీల్లో రెండు రోజులు కంట్రోల్ రూమ్‌ను (0861 2331261) ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్ఓ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల అడ్రస్ సమాచారం, మరేతర సమాచారం కొరకు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పథకాల అమలుకు వేగవంతమైన చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

లంకా దినకర్, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఆనంద్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, జల్ జీవన్ మిషన్ అమలు తీరు, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణసడక్ యోజన, లాక్ పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం సూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస యోజన, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను ఎలక్ట్రానిక్ హబ్‌గా, వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు రచించడం, జిల్లాలో పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ పథకాలకు మంజూరవుతున్న నిధులు అర్హులైన అందరికీ అందాలన్నారు. గత ప్రభుత్వంలో జల జీవన మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పూర్తయిన ఇళ్లలో కూడా లబ్ధిదారులు చేరలేదన్నారు. అలాగే అమృత్ పథకం వినియోగంలో కూడా నిధులు ఖర్చు పెట్టలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు కేంద్ర నిధుల కోసం తీవ్ర కృషి సల్పుతున్నారని, ఆయా పథకాలను మెరుగైన రీతిలో లబ్ధిదారులకు అందించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టులు జిల్లాకే కాకుండా సమీప కడప, అన్నమయ్య జిల్లాలకు నీటి వనరులను అందించే సౌలభ్యం ఉన్నవని తెలిపారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతి ఇంటిని విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతో తయారు చేశారని, ఇందుకోసం విద్యుత్తు, సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్ణీత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తి పెంచడం, ఆవులు, గేదెలను సబ్సిడీ పైన రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామీణులకు అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. అలాగే జిల్లాలో కృష్ణపట్నం పోర్ట్, పూర్తి కావస్తున్న రామాయపట్నం పోర్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకుని వికసిత భారత్‌కు బాటలు వేయాలని కోరారు.

## 6 బ్రీత్ ఎనలైజర్‌లను అందించిన రెడ్‌క్రాస్ సొసైటీ




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రోడ్ సేఫ్టీ కమిటీ సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సూచనలు మేరకు రెడ్‌క్రాస్ సొసైటీ 6 బ్రీత్ ఎనలైజర్‌లను శుక్రవారం ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో ఎస్పీ కృష్ణకాంత్‌కు అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిండంలో రెడ్‌క్రాస్ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని రెడ్‌క్రాస్ చైర్మెన్ వాకాటి విజయ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు, రెడ్‌క్రాస్ సొసైటీ వారి దాతృత్వానికి పోలీసు శాఖ తరపున ఎస్పీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మెన్ జనార్ధన్ రాజు, ట్రెజరర్ సురేష్ కుమార్ జైన్, మెంబెర్స్ కె.శ్రీహరి రెడ్డి, వై.సురేష్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ పి.మస్తానయ్య, సౌత్ ట్రాఫిక్ సిఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2027 నాటికి దగదర్తి ఎయిర్‌పోర్ట్ పూర్తి

*(మొదటి పేజీ తరువాయి)*

రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి దగదర్తి విమానాశ్రయం భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అధికారులతో ఎంపీ వేమిరెడ్డి చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దగదర్తి ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై పట్టుదలగా ఉన్నారని, ఆయన ఆశీసులు, కేంద్ర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు సహకారంతో ఎయిర్‌పోర్ట్ పూర్తి చేస్తామన్నారు. 2027 నాటికి ఎయిర్‌పోర్ట్ సాకారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీ వేమిరెడ్డి సూచించారు. రైతులకు సంబంధించి పరిహారం అంశంపై మాట్లాడారు. 1379 ఎకరాల్లో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని ప్లాన్ చేశారని, 669 ఎకరాలను ప్రభుత్వం సేకరించించగా.. మరో 710 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. ఎయిర్‌పోర్ట్ స్థలం జాతీయ హైవేకు ఆనుకొని ఉందని, కార్గో, పాసింజర్ సేవలకు అవకాశం ఎక్కువ ఉందన్నారు. రెండు పోర్టులు ఉన్నందున ఎగుమతులు, దిగుమతులకు అనుకూలంగా ఉంటుందని, ఈ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎయిర్‌పోర్ట్ పూర్తయితే జిల్లా అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందని ఆయన వివరించారు.

# చేతిరాతపై పట్టు.. మార్కులు కొల్లగొట్టు

*(మొదటి పేజీ తరువాయి)*

మార్జిన్లు వేసుకుంటే అందంగా ఉంటుంది. బుక్‌లెట్‌లో ఎడమవైపు రెండున్నర సెంటీమీటర్ కుడి వైపు, పైన, కింద, ఒకటిన్నర సెంటీమీటర్ బార్డర్ వేసుకోవాలి. ఒక లైను, మరో లైనుకు ఉండాలి. ఒకటిన్నర సెంటీమీటర్ గ్యాప్ ఉండాలి. పదానికి పదానికి మధ్య అర్థ సెంటీమీటర్ స్పేస్ ఇవ్వాలి. బుక్‌లెట్ వాక్యాలు పైకి కిందకి లేకుండా వరుస క్రమంలో ఉండాలి. బొటనవేలు, మూడో వేలు మధ్య చూపుడు వేలు సాయంతో పెన్నును సరిగ్గా పట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల రాసే సమయంలో చేతి రాత ముందుకి కదులుతుంది. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు విశ్రాంతి తీసుకోవాలి. లేకుంటే ఆ ప్రభావం చేతిరాతపై కూడా పడుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటే చేతిరాత చక్కగా వస్తుంది. సమాధాన పత్రంలో అక్షరాలు బాగుంటే ప్రతి సబ్జెక్టులో కనీసం 5 నుండి 10 మార్కులు పెరిగే అవకాశం ఉంది. అక్షరాలు బాగా లేకపోతే అన్ని సబ్జెక్టులపై చాలా మార్కులు కోల్పోవాల్సి వస్తుంది. కొట్టివేత్తలు లేకుండా రాయాలి. నెమ్మదిగా రాస్తే పరీక్షల్లో సమయం సరిపోదు. వేగంగా రాసేటప్పుడు తప్పులు దొరలకుండా ముత్యాల్ లాంటి అక్షరాలు రాసేందుకు ప్రత్యేక తరగతులతో పాటు స్లిప్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. ఏ ప్రశ్నకైనా రాసే సత్తా ఉన్నా చేతిరాత బాగా లేకపోతే మార్కులు సాధించడం కష్టతరం అవుతుందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. పరీక్ష పత్రాలు దిద్దే వారిని చక్కని అక్షరాలతో ఆకట్టుకొని మార్కులు శాతం పెంచుకోవచ్చానని సూచిస్తున్నారు. రాసే ప్రతి అక్షరం అందంగా గుండ్రంగా ఉండాలి. అక్షరాలు కొన్ని చిన్నవిగా మరికొన్ని పెద్దవిగా ఉండకుండా అన్ని ఒకే ఆకారంలో ఉండేలా చూసుకోవాలి. జవాబు పత్రంలో కొట్టివేతలు లేకుండా రాయాలి. ఇటువంటి సూచనలు పాటిస్తే విద్యార్థులు చేతిరాత వల్ల అదనంగా ప్రతి సబ్జెక్టులో 10 నుండి 20 శాతం మార్కులు సాధించే అవకాశం ఉంది.

### చేతిరాత బాగుంటే మంచి మార్కులు వస్తాయి

**వై.మాల్యాద్రి, ప్రధానోపాధ్యాయులు, జలదంకి ఉన్నత పాఠశాల.**



ముత్యాల లాంటి అక్షరాలతో మార్కులకు డోకా ఉండదు. చేతిరాత మెరుగుపరిచేందుకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. జవాబు పత్రం దిద్దే వారికి రాత సులభంగా అర్థమైనప్పుడు మంచి మార్కులు వేసే అవకాశం ఉంటుంది. తక్కువ రాసిన తప్పు లేకుండా అందంగా రాయడం వల్ల దిద్దే వారిని ఆకట్టుకొని మంచి మార్కులు సాధించవచ్చు.

### చేతిరాత గుండ్రంగా రాస్తున్నా..

**వై.ప్రవళిక, 10 తరగతి విద్యార్థిని, జలదంకి ఉన్నత పాఠశాల.**



గతంలో కంటే ఇప్పుడు నా చేతిరాత మెరుగుపడుతుంది. నిత్య సాధనతోనే ఇది సాధ్యమైంది. ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు చదివిస్తూ.. చేతిరాత సాధన చేయడం వల్ల నా చేతిరాత గుండ్రంగా మారింది. ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ ఉండడం వల్ల చేతిరాత మెరుగుపడింది. దీంతో తప్పులు రాయకుండా గుండ్రంగా రాయడం అలవాటైంది. నా చేతిరాతను పాఠశాలలో ప్రతి ఒక్కరు మెచ్చుకుంటున్నారు.

### సాధనతోనే చక్కటి చేతి రాత సాధ్యమైంది

**టి.దీక్షిత్, 10 తరగతి విద్యార్థి, జలదంకి ఉన్నత పాఠశాల.**



నేను 8వ తరగతి నుండి చేతిరాతపై దృష్టిపెట్టి సాధన చేశాను. దీంతో నా చేతిరాత పదో తరగతి వచ్చేసరికి చాలా మెరుగుపడింది. అక్షరాలను గుండ్రంగా రాస్తున్నాను. మంచి చేతిరాత కావాలంటే అది సాధనతోనే సాధ్యం. చేతిరాతపై రోజు అరగంట సమయం కేటాయించి సాధన చేశాను. అలాగే ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతిరాత గుండ్రటి అక్షరాలతో రాసే విధానాన్ని చాలా చక్కగా అవగాహన కల్పించారు. చక్కటి చేతరాత ఉంటే మంచి మార్కులు వస్తాయని తమకు ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

# గౌతమన్న అజాతశత్రువు, అశేషప్రజాదరణ పొందిన నేత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రిగా కొనసాగుతూ ఆకస్మి కమరణం పొందిన మేకపాటి గౌతంరెడ్డి అచిర కాలంలోనే అశేషప్రజాదరణ పొందిన నేత అని, ప్రతిపక్షాలు సైతం అభిమానించిన నేత, అజాత శత్రువు అని ఆత్మకూరు వైసీపీ నాయకులు పేర్కొ న్నారు. శుక్రవారం గౌతంరెడ్డి 3వ వర్ధంతి సంద ర్భంగా వైసిపి నేతలు పలువురు నెల్లూరులోని మేకపాటి నివాసంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌతంరెడ్డి ఆత్మకూరులో రెండు దఫాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారని, రెండవ దపా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, జౌళి తదితర శాఖల మంత్రి అయ్యారని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఆత్మకూరు అభివృద్ధికి, రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విశేష కృషి చేస్తున్న తరుణంలో గౌతంరెడ్డి ఆకస్మికమృతికి గురయ్యాడన్నారు. ఆయన మృతి తీరనిలోటుగా డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. గౌతంరెడ్డి మంత్రిగా ఉన్న మూడే ళ్ళలో రెండేళ్లు కరోనా కాగా మిగతా ఒక్క సంవత్సరంలో ఆయన చేసిన కృషి, తీసుకున్న చర్యలు 30 సంవత్సరాలపాటు గుర్తుంటాయ న్నారు. పారిశ్రామికాభివృద్ధికి గౌతమన్న ఎనలేని కృషి చేశారని ఆదిశేషయ్య పేర్కొన్నారు. వైసీపీ సీనియర్ నాయకుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి ప్రసం గిస్తూ మేకపాటి గౌతంరెడ్డి యువకుడుగా ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యారని, అందరితో మమే కంగా, స్నేహపూర్వకవాతారణంతో మెలిగేవారని, అచిరకాలంలోనే అశేషప్రజాదరణ పొందారని, ఆయన మృతి అన్నివర్గాల్లో తీవ్ర బాధను నింపిం దన్నారు. అన్నివర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందిన మహానేత గౌతంరెడ్డి అని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని ఆనంద రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్‌పర్సన్ అల్లా రెడ్డి అనసూయమ్మ, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వల్లభనేని రాజేంద్రనాయుడు, ఆత్మకూ రు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, వైసీపీ యువజనవిభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు తీసుకొచ్చిన ఘనత డాక్టర్ వైఎస్సార్




- వైఎస్ జగన్ ప్రభుత్వంలో అనేక పరిశ్రమలొచ్చాయి
- టీడీపీ కూటమి ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి
- వైయస్సార్ టీయుసీ జిల్లా అధ్యక్షుడు జయకుమార్‌రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోకి రూ.వేలకోట్ల పెట్టుబడులతో అనేక పరిశ్ర మలను తీసుకొచ్చి ప్రత్యక్షంగానూ, పరోక్షం గానూ కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యో గాలు కల్పించిన ఘనత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదని వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.జయకుమార్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం నెల్లూరునగరంలోని ట్రైకర్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని మేనకూరుసెజ్, శ్రీసిటీ వంటి ప్రాంతాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటుకు కారణం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన పుణ్యమే నేడు లక్ష లాది మంది ఉపాధి పొందుతున్నారని చెప్పారు. అదేవిధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కూడా అనేక పరిశ్రమలు రావడం జరిగిందన్నారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చి 8నెలలు గడిచి పోయినా నేటికి ఎలాంటి అభివృద్ధి లేదని, ఎక్కడ చూసినా అవినీతి మయంమైపోయిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడైతే పరిశ్రమలున్నాయో వాటి వద్దకు వెళ్లి దందాలు వసూలు చేయడం, కమీషన్ల కోసం బెదిరింపులకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయన్నారు. దీంతో సదరు యజమానులు తమ పరిశ్రమలను మూసుకో వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్మికుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉందన్నారు. ఇసుక చూస్తూ నెల్లూరుజిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని దీంతో ఇసుక కొరత ఏర్పడుతుం దని, తద్వారా భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కార్మికులకు చేతినిండా పని ఉండేదని ఎంతో సంతోషంగా జీవించేవారన్నారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేటికీ ఆఊసే లేదన్నారు. అంతేకా కుండా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ వారి కుటుంబాలను వీధిన పడేలా చేస్తోందని మండి పడ్డారు. ఉద్యోగాలు లేక నానాటికి నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఏదైనా అన్యాయం జరిగితే ప్రశ్నించేందుకు తాను ఉన్నానంటున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో జరుగు తున్న ఇసుక మాఫియా, రౌడీయిజం ఇలా అనేక విధాలుగా అన్యాయాలు జరుగుతుంటే తాను మాత్రం తీర్థయాత్రలు చేసుకుంటూ ఉన్నారే తప్ప ప్రశ్నించిన దాఖలాలు లేవన్నారు. ఇకనైనా టీడీపీ కూటమి ప్రభుత్వం నేతలు రౌడీ రాజకీయాలు మానుకుని ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో తమ పార్టీ ట్రేడ్ యూనియన్ తరపున ప్రజా పోరాటాలు చేస్తామని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## ఆత్మకూరులో ఘనంగా మాతృభాషాదినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మేధా ఆంగ్లమాధ్య ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగుభారతి సేవాసమితి ఆధ్వర్యంలో మాతృభాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష ప్రాధాన్యతను వక్తలు వివరించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న మాతృభాషాదినోత్సవాన్ని జరుపుకుంటామని, 1952లో బంగ్లాదేశ్‌లో భాషా ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారి స్మృతితో ఈరోజును ఎంచుకున్నారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతీప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, సమితి ప్రతినిధులు సోమవరపు యానాదిరెడ్డి, ఎస్‌వి చలమయ్య, వెలిశెట్టి నారాయణరావు, కె.వి.శేషారెడ్డి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, అచ్చోలు నారశింహారెడ్డి, ఎస్.రామ్మోహన్‌రెడ్డి, రామయ్యస్వామి, ఓంకారం శ్రీనివాసరాజు, నాగభూషణం, సుబ్బారెడ్డి మేధా స్కూల్ కరస్పాండెంట్ టీసీవీ సుబ్బయ్య, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతంరెడ్డికి ప్రముఖుల నివాళులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే, దివంగత రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతంరెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు శుక్రవారం నివాళులర్పించారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో గౌతంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గౌతంరెడ్డి తండ్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, సోదరుడు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, పినతండ్రి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, సోదరుడు మేకపాటి అభినయ్‌రెడ్డి, మాజీ మంత్రులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి, మాజీ టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆత్మకూరు మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ అల్లారెడ్డి అనసూయమ్మ, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వల్లభనేని రాజేంద్రనాయుడు, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసీపీ నాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు గౌతంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన జ్ఞాపకాలను, ఆయన సేవాగుణాలను గురించి మననం చేసుకుంటూ కొనియాడి ఆయన మృతి అత్యంత బాధాకరమన్నారు.

# కృష్ణపట్నం శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలోని శివాలయంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆలయ ఎగ్జిక్యూట్ ఆఫీసర్ జనార్దన్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలో ఉన్నటువంటి ఈ ఆలయం ప్రతి సంవత్సరం మాదిరిగానే వేడుకలకు ముస్తాబయింది. శు క్రవారం నాటికి దాదాపు పనులు కొంతమేరకు పూర్తయ్యాయి. ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఆలయ అధికారులు మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు అధికారులు తో పాటు వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి రోజు అరుణోదయ కాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, కుంకుమపూజ, ప్రసాదాలు వినియోగం, గ్రామోత్సవంతో సాంస్కృతిక కార్యక్రమాలు, పౌరాణిక నాటకములు కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుంది. లింగోద్భవ మహాన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకములు, స్వామివారికి నంది సేవ గ్రామోత్సవానికి పుష్ప అలంకరణ, సినీ పాటకచ్చేరి గ్రూప్ డాన్స్ తోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు సాంప్రదాయ ఉభయకర్తలుగా ఉన్నవారు చేస్తున్నారు రెండవ రోజు నిత్యార్చన, అభిషేకం, స్వామి వారి గ్రామోత్సవం దేవస్థానం పర్యవేక్షణలో జరుగుతుంది. ఎదురుకోలు ఉత్సవం, పార్వతీ పరమేశ్వరుల పరిణయ మహోత్సవం, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలను ఉదయకర్తలుగా తెలుగు బేరి వైశ్య భక్తబృందం చేపడుతుంది. మూడవ రోజు మహాన్యాస పూర్వక శతా రుద్రీయ అభిషేకము, 27 రకముల విశేష ద్రవ్యాభిషేకము, హోమాలు, తీర్థ ప్రసాదం వియోగం, అన్నాభిషేకము, అన్న లింగ ప్రతిష్ఠ, అన్న ప్రసాదవితరణ కార్యక్రమాలను దేవస్థానం నిర్వహిస్తుంది. గంగమ్మ ఉత్సవాన్ని కృష్ణపట్నం యాదవ వీధి ఆధ్వర్యంలో జరగనుంది.

# వీఎస్‌యూలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు భవనంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాష గొప్పదనాన్ని చాటుతూ, భవిష్యత్ తరాలకు భాషా వారసత్వాన్ని అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ వేడుకలకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ముఖ్యవక్తలుగా జి.సుభద్రాదేవి (అధ్యక్షులు, పెన్న రచయితల సంఘం, నెల్లూరు), డాక్టర్ కె.ఈశ్వరమ్మ (అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాల, నెల్లూరు), అవ్వారి శ్రీధర్ బాబు (మాజీ అధ్యక్షుడు, పెన్న రచయితల సంఘం, నెల్లూరు) పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. 'మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం. భాషను కేవలం మాటల సమాహారంగా కాకుండా, భావజాలం, జ్ఞానం తరతరాలకు అందించాల్సిన పవిత్ర సంపదగా పరిగణించాలి. మన భవిష్యత్ తరాల కోసం మాతృభాష పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు. అనంతరం వక్త జి.సుభద్రాదేవి మాట్లాడుతూ.. 'మాతృభాష మన భావప్రకటనకు ఓ నది లాంటిది. అది మన సంస్కృతిని నిత్యం తాజాదనంగా ఉంచుతుంది. మాతృభాషలో నేర్చుకున్న జ్ఞానం నిలకడగా ఉంటుందనే విషయాన్ని అందరూ గుర్తించాలి. విద్యార్థులు మాతృభాషలో అభ్యాసాన్ని పెంపొందించుకోవడం అత్యవసరం' అని సూచించారు. అలాగే డాక్టర్ కె.ఈశ్వరమ్మ మాట్లాడుతూ.. 'భాష ఒక సామాజిక వారసత్వం. దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. పిల్లలకు చిన్ననాటి నుంచే మాతృభాష ప్రాధాన్యతను నేర్పాలి. మాతృభాషలో విద్యాబోధన అనివార్యం' అని తెలిపారు. మాతృభాషలోనే వెలుగు చూస్తుంది. అవ్వారి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'భాష మన ఉనికి. మాతృభాషలో రాసే సాహిత్యం సహజత్వం కలిగి ఉంటుంది. నేటి యువత తెలుగులో చదవడం, రచనలు చేయడం ప్రోత్సహించాలి. భాష పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, సంస్థలు, విద్యాసంస్థలు సమిష్టిగా ముందుకు రావాలి' అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హనుమారెడ్డి, తెలుగు శాఖ ఇన్‌చార్జ్ హెడ్ డాక్టర్ ఎం.త్యాగరాజు, డాక్టర్ ఆర్.ప్రభాకర్, తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ సి.రాజారామ్, డాక్టర్ టి.విమల, డాక్టర్ కె.లక్ష్మీనారాయణ రెడ్డి, డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాతృభాష ఒక జనపదం ఉనికిని నిర్ణయించే ప్రాముఖ్యతను ఈ వేడుకల్లో చాటి చెప్పారు. భవిష్యత్తు తరాలకు మాతృభాషను వారసత్వంగా అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని జవహర్ భారతి నర్సింగ్ కళాశాలలో శుక్రవారం క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేర్ బ్యూలా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మీ మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే దానిని నివారించడం, జీవిత కాలాన్ని పొడిగించడం సాధ్యమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్ వ్యాధి మొదటి, రెండు దశలలో ఎలాంటి నొప్పిగాని ఇబ్బంది కానీ ఉండదని, మూడు నాలుగు దశల్లో మాత్రమే నొప్పి, బాధ ఉంటుందని తెలియజేశారు. అంతేకాక ముఖ్యంగా జంక్ ఫుడ్స్, మరలా మరలా కాగిన నూనెతో చేసే ఆహార పదార్థాలు, కృత్రిమ రంగులతో చేసే పిండి వంటలు మొదలైన వాటిని తీసుకునేటప్పుడు చాలా అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని ప్రతి ఒక్కరిని కోరారు. అలాగే చిన్న వయసులో వాళ్ళు క్యాన్సర్ వ్యాక్సిన్ గడువు ప్రకారం వేసుకోవాలని తెలిపారు. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాల్యం నుంచే మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని, అలాగే అనారోగ్యం సంభవించినప్పుడు దానికి గల పూర్వాపరాలను కూలంకషంగా తెలుసుకుని తగిన వైద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి చెడు అలవాట్లు ఉన్న వారికి మాత్రమే వస్తుందని, మిగతా వారికి రాదని అపోహతో ఉండటం, గంభీరంగా, ధైర్యంగా ఉండటం సరికాదని కొంత వయసు తర్వాత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అలాగే జవహర్ భారతి స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్. మాల్యాద్రి ప్రసంగిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన నానుడిని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక, యోగ క్రమం తప్పకుండా చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనంతరం విశ్వోదయ రెక్టర్ డి.వినయకుమార్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, జవహర్ భారతి డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించుకున్నారు.

# తవ్వి.. వదిలేశారు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 39వ డివిజన్‌లో గల ములాపేట లోని కామయ్య వీధిలో రాజారామ్ మోహన్ రాయ్ పార్క్ ముందు ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సగం చేసి వదిలేసిన కాంట్రాక్టర్, గుంటలు తవ్వి వదిలేసిన ప్రాంతం నుంచి దుమ్ము దూలి తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నిత్య వెళ్ళే వాహనాలతో ఈ ప్రాంతంలోని ఇళ్లలోకి దుమ్ము విపరీతంగా చేరి ఇళ్లులు కూడా పాడవుతున్నాయి. ఇక్కడ ఇళ్లలోని వారు కొందరు దుమ్ముతో అనారోగ్యానికి గురవుతున్నారు. ఆరు నెలల ముందు 15లక్షల రూపాయలతో వేసిన రోడ్డును తవ్వి ప్రభుత్వ ఖజానాకి భారీ నష్టం చేశారు. అరకొర పనులు చేసి ఎక్కడి సామాన్లు అక్కడ వదిలేసి వెళ్ళిపోయారు. కార్పొరేషన్ అధికారులు సంప్రదిస్తే వచ్చి చూస్తామని చెప్పి మళ్ళీ తిరిగి ఇటు చూడడంలేదు. అక్కడే ఇంటి కొళాయి పని నిమిత్తం ఇంకొకరు రోడ్డు తవ్వి అది పూడ్చకుండా వదిలేశారు. రాత్రి వేళలో ఈ దారిలో వెళ్ళే వాహనదారులు ఆ గుంటలు కనిపించక పడిపోతున్నారు. తవ్విన గుంటలో నీరు చేరి దోమలు అధికంగా ఏర్పడుతున్నాయి. వీటి వల్ల స్థానికులు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారు.

### లాభాపేక్షతో ప్రజల సమస్యలను..

# గాలికి వదిలేసిన కాంట్రాక్టర్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** లాభాపేక్షతో ప్రజల సమస్యలను కాంట్రాక్టర్ గాలికి వదిలేసాడని టీడీపీ బీసీ సెల్ నాయకులు గంపల అనిల్ పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం గ్రామంలోని దళిత కాలనీవాసులతో కలిసి ధర్నా చేపట్టారు. సుమారు గంటపాటు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. మూడో మైల నుండి మైపాడు బీచ్ వరకు ప్రతిష్టాత్మకంగా వేస్తున్న రోడ్డులో కాంట్రాక్టర్ వ్యవహారంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారన్నారు. సైడ్ డ్రయిన్లు తవ్వి 15 రోజులు గడుస్తున్న ప్రజలు తమ నివాసాలకు వెళ్లేందుకు దారి చూపకుండా అలాగే వదిలేశారన్నారు. విద్యార్థుల దగ్గర నుంచి ముసలి వాళ్ళ వరకు కాలువను దాటేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పలు మార్లు కాంట్రాక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. ఆటో కార్మికులు కూడా దారి లేక జీవనోపాధి కోల్పోయారన్నారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు రోడ్డు పనులు పై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మధు, రఘురామయ్య, మురళి, శీను తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ గ్రీవెన్స్‌కు ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక



### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం అధికారులు నిర్వహిస్తున్న స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరవుతున్నట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు కూడా ఈ కార్యక్రమానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై అర్జీలు తీసుకొని అధికారుల సమక్షంలో పరిష్కారం చూపిస్తారని అధికారులు తెలియజేశారు. అర్జీలు ఇచ్చేవారు ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు.

# శ్రీ మూలస్థానేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంకురార్పణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోనీ శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వార్ల దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబయ్యింది. ఆలయంలోని స్వామి అమ్మ వార్ల మండపాలకు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఫిబ్రవరి 21 శుక్రవారం ప్రారంభమయ్యే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 5వ తేదీ వరకు చాలా వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలు మొదటి రోజు శుక్రవారం 21వ తేది రాత్రి 7గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరిగింది. శనివారం ఉదయం 10 గంటల 40 నిమిషాలకు ధ్వజారోహణ, 7 గంటలకు సింహ వాహన కార్యక్రమం జరుగును. మూలాపేట శివాలయంకు చాలా ప్రాశస్త్యం ఉన్నందున భక్తులు అధికముగా వస్తారు అని దేవస్థానం వారి అంచనా. మహాశివరాత్రి నాడు భక్తులకు ఉచిత దర్శనం, రూ.30 శీఘ్ర దర్శనం, రూ.100 అతి శీఘ్ర దర్శనం టికెట్లు అందుబాటులో ఉంటాయి.

# అన్న క్యాంటీన్లకు ఏసీ సదుపాయం కల్పించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రానున్న వేసవికాలం ఎండ తీవ్రత దృష్ట్యా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో ఏసీ సదుపాయం కల్పించి, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 49వ డివిజన్లోని బిఈడి కాలేజ్, గవర్నమెంటు మోడల్ హైస్కూల్, దోర్నాల వీధి, ఈద్గా మిట్ట, గుండాల సుబ్బారెడ్డి తోట, జయలలిత నగర్, పాత మున్సిపల్ ఆఫీసు రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యుత్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో చల్లటి, సురక్షిత తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని డ్రైను కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో డ్రైను కాలువలకు లెవెలింగ్ పనులను చేపట్టి మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా పర్యవేక్షించాలని, నీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి ప్రతి ఇంటి నుంచి భూగర్భ డ్రైను కనెక్షన్ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రామ్మోహన్, డిప్యూటీ కమిషనర్ చేన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్. మదన్మోహన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రహంతు జానీ రెవిన్యూ ఆఫీసర్ ఇనాయాతుల్లా, ఏసీపీ ప్రకాష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 23వ తేది ఆదివారం జరుగబోవు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 మెయిన్ పరీక్షలు సక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి జె. ఉదయభాస్కర్ రావు తెలిపారు. ఆదివారం ఉదయం 10:30 నుండి 12:30 వరకు పేపర్-1 పరీక్ష, తిరిగి మధ్యాహ్నం 3:00 నుండి 5:30 వరకు పేపర్-2 పరీక్ష జరుగుతుందని, జిల్లాలోని 7 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్లో 22, 23 వ తేదీల్లో రెండు రోజులు కంట్రోల్ రూమ్‌ను ( నెంబర్ : 0861 2331261) ఏర్పాటు చేస్తున్నట్లు డిఆర్‌ఓ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల అడ్రస్ సమాచారం, మరేతర సమాచారం కొరకు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పలు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వంటేరు మాల్యాద్రి పద్మావతమ్మ కుమారుడు మనోహర్ వివాహం, కోళ్లదిన్నె గ్రామంలో స్వగృహం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వరుడుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోగోలు టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, టీడీపీ నాయకులు బుర్ర శ్రీధర్ రెడ్డి, చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసనా, పఠనా సామర్థ్యాలు పరిశీలించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థుల యొక్క అభ్యసనా పఠనా సామర్థ్యాలను పరిశీలిస్తూ పెంపందించాలని ఎంఈవో-2 తోట శ్రీనివాసులు సూచించారు.ఆయన శుక్రవారం మండలంలోని జి.చెరువుపల్లి, వడ్డిపాళెం పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ నిధులతో జరుగుతున్న పనులను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలందించారు. ఈనిధులతో పాఠశాలలను అభివృద్ధిచేసుకోవచ్చున్నారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ అలవర్చాలన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నిర్వహకులకు సూచనందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయులు విమల, పీఎంసీ చైర్మన్ మహేశ్వరీ, సీఆర్ఎంటి మౌలాద్రి పాల్గొన్నారు.

# రెండు స్వయం గృహాల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు

- రెండు స్వయం గృహాల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు
- ఈ బడ్జెట్ మొత్తం రూ.50,65,000 కోట్లు
- మేధావుల సదస్సులో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ : లంక దినకర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 20 సూత్రాల అమలు కమిటీ కార్యక్రమం చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లంక దినకర్ నెల్లూరులో నీ రామ్మూర్తి నగర్, వర్చ్యాస బిల్డింగ్ లో జరిగిన మేధావుల సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మొత్తం రూ.50,65,000 కోట్లు అని తెలిపారు. ఈ బడ్జెట్‌ను మహిళలు, యువత, మధ్య తరగతి, అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని రూపొందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉద్యోగస్తుల విషయంలో, రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చారని, దీని వల్ల కేంద్ర ప్రభుత్వానికి రూ.1లక్ష కోట్ల నష్టం వచ్చినా, ఉద్యోగస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రెండు స్వయం గృహాల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు, 36 రకాల లైఫ్‌సేవింగ్ డ్రగ్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు వంటి ప్రయోజనాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఈ బడ్జెట్ అంత్యోదయ స్ఫూర్తితో రూపొందించారని, పథకాలు చివరి వ్యక్తి వరకూ చేరాలన్న ఉద్దేశంతో ప్రణాళిక రూపొందించారని అన్నారు. ఇది కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 8వ బడ్జెట్ అని తెలిపారు. మూలధన వ్యయాన్ని ఉద్దేశించి, రూ.10.18లక్షల కోట్ల పెట్టుబడులతో ఉత్పాదక ఆస్తుల అభివృద్ధికి ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణంగా రూ.1.50లక్షల కోట్లు కేటాయించడం శుభపరిణామమని, రాష్ట్రాలు సమన్వయంతో రూ.25లక్షల కోట్లు మూలధన వ్యయం చేసే అవకాశముందని తెలిపారు. పట్టణాల అభివృద్ధికి రూ.1లక్ష కోట్లు, గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటి కోసం 'జల్ జీవన్ మిషన్'ను 2028 వరకు పొడిగించారని వివరించారు. నెల్లూరుకు అమృత్ పథకం కింద రూ. 125 కోట్లు కేటాయించారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ కింద రూ.9,412 కోట్లు కేటాయించారని తెలిపారు. స్వయం సహాయక గ్రూపుల కోసం గ్రామీణ క్రెడిట్ కార్డుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపరిచారని అన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి రూ.57,57,000 కోట్లు వాటాగా వస్తాయని, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.30వేల నుంచి రూ.40వేల కోట్లు రావచ్చని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకు రూ.18,000 కోట్లు కేటాయించగా, 41.50 మీటర్ల ఎత్తు నీరు నిల్వ ఉండే విధంగా రూ.12,157 కోట్లు ఆమోదించారని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.5,936 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.15,000 కోట్ల గ్రాంట్‌ను ఈ ఆర్థిక సంవత్సరానికి విడతల వారీగా విడుదల చేస్తుందని తెలిపారు. .విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, వైజాగ్ పోర్టుకు రూ.730 కోట్లు, ఆహార సబ్సిడీకి రూ. 2,03,420 కోట్లు కేటాయించారని వివరించారు. నెల్లూరు జిల్లాకు రూ.2,500 కోట్ల ఎరువుల సబ్సిడీ అందిందని, కిసాన్ సమ్మాన్ యోజన కింద నెల్లూరు రైతులకు రూ.6వేల చొప్పున 1,68,000 మందికి అందిస్తున్నట్లు తెలిపారు. సోమశిల-కండలేరు ప్రాజెక్టులను దీర్ఘకాలిక నీటి వనరులుగా గుర్తించారని, నెల్లూరు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇంత సమగ్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి, అడ్వకేట్ రంగరాజన్, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సహ ట్రెజరర్ కందుకూరు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, కమల, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరబోలు రాజేష్ గడ్డం విజయ్ కుమార్ యశ్వంత్ సింగ్, జిల్లా కార్యదర్శి కాసా సీనయ్య, దాసరి ప్రసాద్ చిలకా ప్రవీణ్ కుమార్, పరుశురాం, ట్రెజరర్ సీవీసీ సత్యం, మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని, సోషల్ మీడియా కన్వీనర్స్ ముని సురేష్ పిడుగు లోకేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆలయాల సమాహారం..

# కాశీనాయన ఆశ్రమం





- నిరంతరాయంగా నిత్యాన్నదానం
- రాష్ట్రంలో ఏకైక సరస్వతీఆలయం
- నిత్యం భక్తుల కోలాహలం
- నేడే శివరాత్రి, వేడుకలకు సన్నాహం

**పురాతన చారిత్ర్యాత్మక స్థల మహత్మ్యం.. ఆత్మకూరు శివార్లలో ప్రశాంత వాతావరణం.. ఆహ్లాదభరిత ప్రదేశం.. బగ్గేరు నదీతీరం.. వినూత్న, విభిన్న ఆలయాల సముదాయం.. నిత్యం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న ప్రదేశం.. అదే ఆత్మకూరు శివార్లలోని తిరునాళ్ళతిప్పపై ఉన్న శ్రీశ్రీశ్రీ కాశీనాయన ఆశ్రమం.**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు పట్టణానికేకాక పరిసర ప్రాంతాలకు కూడా అత్యంత భక్తి, రస, పవిత్ర, ప్రాముఖ్యత పొందిన ఈ కాశీనాయన ఆశ్రమం నిత్యం పచ్చనిచెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తూ ధనిక,పేద తేడా లేకుండా భక్తులతో కిటకిటలాడుతుండే ఈ ఆశ్రమ ప్రాంగణంలో తెల్లవారుఝాము నుండి అర్ధరాత్రి వరకు భక్తుల తాకిడే కాకుండా నిత్యాన్నదానం నిరంతరాయంగా కొనసాగుంటుంది. ఈనెల 26వ తేదీన మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దాదాపు లక్షమంది హాజరుకానున్నారని, ఆమేరకు ఏర్పాట్లలో భక్తమండలి ప్రతినిధులు సన్నాహాల్లో ఉన్నారు. జిల్లాలోని సీతారామపురం ప్రాంతంలో మహిమాన్వితుడుగా పేరుగాంచి తరించిన శ్రీకాశీ(రెడ్డి)నాయన పేరుతో అనేక ప్రాంతాల్లో ఆశ్రమాలు ఏర్పడగా దశాబ్దం క్రితం ఆత్మకూరు శివార్లలో స్థల మహత్మ్యం కలిగిన తిరునాళ్ళ తిప్పపై పెన్నాది గట్టున చిన్నటి కాశీనాయన ఆశ్రమాన్ని నిర్మించారు. ఆనాటినుండే నిత్యాన్నదానం కొనసాగుండగా అందరి సమిష్టి సహకారంతో అంచెలంచెలుగా ఆశ్రమం అభివృద్ది చెందడంతోపాటు ఈ ఆశ్రమం ప్రాంగణంలో శ్రీ వినాయకస్వామి, శ్రీఅయ్యప్పస్వామి, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి, శ్రీనాగకనకదుర్గాదేవి, శ్రీ వీరభోగ వసంతరాయలస్వామి, శ్రీ విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి,. శ్రీనాగార్పమ్మ, శ్రీసరస్వతీదేవి తదితర ఆలయాలతోపాటు సప్తరుషులు, అష్టదిక్పాలకులు, నవగ్రహాలు, శివలింగం, తపోవనం తదితర విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఒక కళ్యాణమండపం నిర్మించారు. నాగకనకదుర్గాదేవి, వీరభోగవసంతరాయలు, దుర్గామల్లేశ్వరస్వామి, అలయాలను కొండపై నిర్మించారు. కొండపై అందరినీ ఆకట్టుకునే విధంగా కాలభైరవుని విగ్రహం ఏర్పాటు చేశారు. నిత్యంత ఈ ఆలయాలకు వందలాదిమంది భక్తులు విచ్చేస్తుంటారు. అన్నదానాని వేలాది మంది విచ్చేస్తుంటారు. ప్రతి శివరాత్రి నాడు శివపార్వతుల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తుంటారు. ముఖ్యమైన పండుగ దినాలన్నింటిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లా బాసరలో మాత్రమే సరస్వతీదేవి ఆయం ఉండగా రెండవదిగా ఈ ఆశ్రమంలో నిర్మించారు. రాష్ట్ర విభజనతో ఇదే ఏకైక సరస్వతిదేవి ఆలయంగా ఉంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు తరచూ పూజలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. శరన్నవరాత్రి ఉత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. అయ్యప్ప మాలదీక్షా భక్తులు పఅక్కడే అధికంగా నిత్య పూజలు చేస్తుంటారు. మాతధారణ కూడా ఇక్కడ గావిస్తుంటారు. తెల్లవారురుఝామున 4గంటలకే ఉపాహారంతో ఆరంభమయ్యే అన్నదానం అర్ధరాత్రి వరకు కొనసాగుతుంది. ఈ ఆశ్రమంలో పెద్దా, చిన్నా లేడా లేకుండా, ఎలాంటి కమిటీలు అనేవి లేకుండా అందరూ భక్తులుగా సేవలందిస్తుంటారు. మొత్తంమీద విభిన్న, వినూత్న ఆలయాల సముదాయంగా, నిత్యం పూజలు, అన్నదానం తదితర కార్యక్రమాలతో విరాజిల్లుతున్న శ్రీ కాశీనాయన ఆశ్రమం దినదినప్రవర్ధమానంగా అలరారుతోంది.











# మాస్టర్ ప్లాన్ ప్రకారమే పెంచలకోన అభివృద్ధి

## దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**రాపూరు, మేజర్‌న్యూస్ :** మాస్టర్ ప్లాన్ ప్రకారమే పెంచలకోనని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శాసన సభ్యులు కురు గోండ్ల రామ కృష్ణతో కలిసి ఆది లక్ష్మీ, పెంచల నరసింహ వార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి శాసన సభ్యులు, ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కలువాయి మండలం, దాచూరు గ్రామం, స్థానిక గ్రామస్తులు అమరా శ్రీరాములు శ్రేష్టి ధర్మపత్ని వసుందరమ్మ గారి జ్ఞాపకార్ధంగా నిర్మించిన పెనుశీల లక్ష్మీ నరసింహాస్వామి ఏసీ కల్యాణ మండపంను దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు కురు గాండ్ల, నెల్లూరు జిల్లా డీసీసీబీ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనంజయ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మే నెలలో జరగబోయే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలువాయి, రాపూరు మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, సోమశిల ప్రాజెక్టు ఛైర్మెన్, దాచూరు గ్రామ సర్పంచ్, సీనియర్ నాయకులు, మండల కమిటీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాంప్రసాద్ సిసోడియా



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్ సిసోడియా రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, భూ ఆక్రమణలు, భూ సంబంధిత కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్ష చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సిసోడియా మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాత మాత్రమే డిస్పోస్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలతో వచ్చే అర్జీదారులను వెయిట్ చేయించకుండా వారి పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించటం ఉద్యోగుల ముఖ్యమైన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. రీసర్వే చేసిన భూముల కొలతలతో చిన్న చిన్న తేడాలుంటే రైతులను పిలిపించి నచ్చజెప్పి వీలు ఉన్నంతవరకు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. భూములు ఆక్రమణ గురైతే ఆక్రమణలు తొలగించి మరల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టకుండా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు సకాలంలో అందించాలన్నారు. చుక్కల భూముల విషయంలో ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని సూచించారు. రెవెన్యూ రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేయాలన్నారు. కోర్టు కేసులను తేలికగా తీసుకోకుండా వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కౌంటర్ అఫిడవిట్లు ఫైల్ చేయాలన్నారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతంలో ఉంది కాబట్టి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, కమ్యూనికేషన్ ప్లాన్ పక్కాగా రూపొందించుకోవాలని ఉన్నారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ.. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల ప్రకారం సమస్యలు పరిష్కారం నాణ్యతగా ఉండేటట్లు చూస్తామని, అఫిడవిట్ల ఫైల్ చేయడంలో జాప్యం లేకుండా ఆర్డీవో తాసిల్దారులకు ఆదేశాలు ఇస్తామని లీగల్ సెల్ ఏర్పాటు చేసి కేసుల సత్వర పరిష్కారం చర్యలు తీసుకుంటామని ప్రధాన కార్యదర్శి జెసి వివరించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్, సూర్యతేజ, సబ్ కలెక్టర్ శ్రీపూజ, డీఆర్వో జె.ఉదయ భాస్కర రావు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు జిల్లా సర్వే అధికారి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మంత్రి గౌతమ్ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం దివంగత రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, జౌళి శాఖాల మంత్రి మేకపాటి గౌతంరెడ్డి 3వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద దివంగత గౌతంరెడ్డి విగ్రహానికి వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వల్లభనేని రాజేంద్రనాయుడు, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జిల్లా వైసిపి యువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటివినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు బాధాతప్త హృదయంతో పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మాట్లాడుతూ.. మేకపాటి గౌతంరెడ్డి అత్యంత సౌమ్యుడు, వివాదరహితుడు, అందరి ఆదరాభిమానాలు చూరగొన్ననేత, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు అని, అన్నిపార్టీలనుండి కూడా ఆయన ఆదరణపొందారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి, అన్నివర్గాల ప్రజలసంక్షేమానికి విశేషకృషిచేస్తూ రాష్ట్రంలో నిరుద్యోగయువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించే యత్నంలో ఉన్న తరుణంలో గుండెపోటుకు గురై ఆకస్మిక మరణం పొందారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని, ఆయనలేని లోటు తీర్చలేనిదని చిల్లూరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసంగించి గౌతంరెడ్డి గుణగణాలను వివరించి ఆయన మృతికి అందరిలో తీరని ఆవేదన ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు క్షయ వ్యాధి పట్ల అవగాహన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కృష్ణం పల్లి ఉన్నత పాఠశాల నందు గల బాల బాలికలకు మంగళవారం క్షయ వ్యాధి నివారణ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, క్షయ ట్రీట్మెంట్ ఆర్గనైజర్ భోగ్యం వెంకటేశ్వర్లు కలసి మాట్లాడుతూ.. క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియం ట్యూబర్క్లై అనే సూక్ష్మ క్రిమి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి గాలి ద్వారా తుంపర్ల ద్వారాఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. క్షయ వ్యాధి ఊపిరితిత్తులకు, ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయొచ్చని వ్యాధి లక్షణాలు కనిపించిన వారు గళ్ళ పరీక్ష కొరకు దగ్గరలో ఉన్న పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. వ్యాధిగ్రస్తుల బరువును బట్టి ఆరు నెలల మందులు తీసుకున్న తర్వాత వ్యాధి నయం అవుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు పోషకాహార నిమిత్తం నెలకు 500రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా క్షయ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ పోషకహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. పొగాకు వాడటం వల్ల వచ్చే అనర్ధాల గురించి ఎన్సీడీ సర్వే ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరామిరెడ్డి, రమేష్, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేవీవీచే వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21 నుండి 28 వరకు జరిగే సైన్స్ డే వారోత్సవాల మొదటి రోజు శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ భవన్‌లో ఉదయం వ్యాసరచన పోటీ జరిగింది. జేవీవీ పట్టణ కమిటీ బాధ్యులు డాక్టర్ పి.శివప్రసాద్ పోటీలను ప్రారంభిస్తూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంవత్సరమంతా వివిధ కార్యక్రమాలు జరుగుతుంటాయని, సమాజంలో పేరుకున్న మూఢవిశ్వాసాలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకునే క్రమంలో జనవిజ్ఞాన వేదిక పయనం సాగిస్తున్నదని, దీనిలో భాగంగా ఫిబ్రవరి 28 సర్ సీవీ రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును 'సైన్స్ డే'గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, రేపటి పౌరులైన నేటి బాలల్లోశాస్త్రీయత పెంచేవిధంగా వివిధ అంశాలను ఎంపికచేసి, వివిధ పోటీలను ఈ వారం నిర్వహిస్తున్నామని తెలియజేసినారు. ఈరోజు జరిపే వ్యాసరచన పోటీ నేటి ప్రబల సమస్యగాబోతున్న 'నీటి వనరుల సక్రమ వినియోగం, నీటి వృధాను అరికట్టడంపై విద్యార్థులకు ఆలోచన పెంచేవిధంగా జరుపుతున్నట్లు తెలిపారు. వ్యాసరచనన పోటీలో 8, 9, 10 తరగతుల విద్యార్థులు సీనియర్లుగా 6, 7 తరగతుల విద్యార్థులు జూనియర్లుగా పోటీ నిర్వహించారు. స్కూళ్ల నుండి విద్యార్థులు పాఠశాలకు ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున పాల్గొన్నారు. సుబ్బరామశర్మ, కె.హరినారపరెడ్డి, షేక్.ఖాదర్ బాషా, సి.శారద, ఏ.రమణయ్య, ప్రసాదరావు, కె.జాన్, జానకిరామ్, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించిన చిత్రలేఖన పోటీలో 23 పాఠశాలల నుండి సీనియర్స్ 65మంది, జూనియర్స్ 21 పాఠశాలల నుండి 63 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జేవీవీ పట్టణ కోశాధికారి సుబ్బరామశర్మ, సి.శారద, ఎంవీఎన్ ప్రసాదరావు, జానకిరామ్, జమున తదితరులు చిత్రలేఖనపోటీనిర్వహణాబాధ్యత వహించారు. చిత్రలేఖన పోటీకి సీనియర్స్‌కు స్వచ్ఛభారత్ – మనదేశం జూనియర్లకు మాఇల్లే స్వచ్ఛతకు మారుపేరు అనే అంశాలు ఇవ్వడం జరిగింది. ఈ పోటీల్లో భాగంగా శనివారం ఉదయం వక్తృత్వ పోటీ సాయంత్రం సందేశాత్మక పాటల పోటీ జరుగుతాయని జేవీవీ అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు తెలియజేశారు. నేడు ఉదయం జరగనున్న వక్తృత్వ పోటీకి జూనియర్లకుప్లాస్టిక్ సమాజం కోసం కలిసి పనిచేద్దాం. అనే అంశం, సీనియర్లకు హరితవనాలు పెంచడంలోనేను ముందుంటా, అనే అంశాన్ని ఇవ్వడం జరిగిందని అయన వివరించారు.

# ఏపీ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో జాప్యం – కొత్త ప్రభుత్వం అభివృద్ధి బాటలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచలం మండలం కాకుటూరులో రూ.15లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయం, ఇరిగేషన్, రహదారుల శాఖలు నిర్లక్ష్యంతో నడిచాయి. ఇరిగేషన్ కాలువల పూడికతీత జరగకపోవడం రైతులకు నష్టం కలిగించింది. రహదారుల పరిరక్షణకు ప్రాధాన్యత లేకపోవడంతో మార్గాలు దెబ్బతిన్నాయి. కేంద్ర సహాయ పథకాలు పూర్తిగా అమలుకు నోచుకోలేదు. డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఐదేళ్లుగా మూలన పడిపోయింది. కూటమి ప్రభుత్వ అభివృద్ధి కృషి చేస్తున్న ప్రధాని మోదీ మద్దతుతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జలజీవన్ మిషన్ పునరుద్ధరించబడింది. పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ కృషి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు. మిర్చి రైతులకు తగిన మద్దతు ధర కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు. రైతుల భూములతో ఏర్పాటైన ఈ యూనివర్సిటీలో వైసీపీ హయాంలో 69 ఉద్యోగాలు అమ్మకానికి పెట్టబడ్డాయి. 48 మంది నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. వైసీపీ పాలనలో రైతులకు తగిన మద్దతు లేకపోవడం



తీవ్రంగా విమర్శించదగిన విషయం. 2020లో మిర్చికి నిర్ణయించిన రూ.7000 ధరకు ఇప్పుడు జగన్ ఎందుకు స్పందించలేకపోతున్నారు. వైసీపీ పాలనలో జరిగిన అవినీతికి సమాధానం చెప్పే స్థితిలో లేరు. షర్మిల వ్యాఖ్యలపై వైసీపీ నేతలు ఎందుకు మౌనం పాటిస్తున్నారు. కూటమి ప్రభుత్వం గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి ప్రాజెక్టులను పునరుద్ధరిస్తోంది. రాష్ట్ర అభివృద్ధిని వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి కొనసాగుతోంది.

## రుణ దరఖాస్తుదారులకు సోమవారం ఇంటర్వ్యూలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని బీసీ, కాపు, ఈబీసీ కార్పొరేషన్ల సబ్సిడీ లోన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణం ఈనెల 24వ తేదీ (సోమవారం) ఇంటర్వ్యూలు జరపబడతాయని, కావున దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సోమవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఇంటర్వ్యూలకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని తెలియజేశారు. అదేవిధంగా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు వచ్చేటప్పుడు లోన్ అప్లికేషన్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, రైస్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రములతో ఇంటర్వ్యూలకు హాజరు కాగలరని అదనపు కమిషనర్ వైఓ నందన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కుంభమేళాలో గుభాళించిన నెల్లూరీయుల సేవలు..



కుంభ మేళా నుంచి బ్యూరో ప్రత్యేక కథనం

**ప్రపంచం అంతా కుంభమేళా వైపు చూస్తుంది.. ఒకరు కాదు.. వెయ్యి కాదు.. కోటికాదు.. ఏకంగా 50కోట్ల మంది. ప్రపంచం విస్తూ పోయేలా ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు విచ్చేశారు. భక్తులు రాక ఒక ఎత్తయితే.. ఆఘోరాలు, నాగసాధువులు, సాడుసంతులు, ఋషి పుంగవులు రాకతో ప్రయాగ రాజ్ పులకించిపోయింది.. అన్నికోట్ల మందికి 10వేల ఎకరాలలో వసతి సౌకర్యం, భోజనం ఏర్పాట్లు భక్తులను అబ్బుర పరిచాయి. నెల్లూరీయుల భక్తిభావజాలంతోపాటు, సేవభావం తొనికిసలాడింది.**

ప్రయాగ్ రాజ్ త్రివేణి సంఘమంలో ఈశ్వర ఆశ్రమం ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం చుంచులూరు రాజుపాలెం కు చెందిన ఎన్వి సుబ్బరాజు ఆయనను ముద్దుగా బీజేపీ సుబ్బరాజుగా పిలుస్తుంటారు. ఆయన జిల్లాలో మల్లెం కొండలోప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజు వేలాది మందికి ఉచితంగా అన్న ప్రసాదం వితరణ చేసే ఆయన. ప్రయాగ్ రాజ్ కుంభ మేళాలో ప్రారంభం అయినప్పటినంచి పూర్తి అయ్యే వరకుచేస్తున్న నెల్లూరీయుల సేవలు అందరిని అబ్బుర పరిచాయి. 500మంది నివాసం వుండే విధంగా 100గదులు ఏర్పాటు చేసి భక్తులకు విశేష సేవలు అందిస్తున్నారు. ప్రతి రోజు 3వేలకు పైగా భక్తులకు ఉచిత వసతి, అన్న ప్రసాదం వితరణ చేస్తున్నారు. ఉత్తర భారతం లోని సదువులు, ఆఘోరాలతోపాటు సదువులుకు, దక్షిణ భారతం లోని భక్తులకు అక్కడే వేరంత ఉండి సేవలు అందిస్తున్నారు. హరిద్వార్ భగీరాదా దామం గురు దేవుల ఆజ్ఞతో కృష్ణ యన గోరక్ష శాలకు కేటాయించిన స్థలంలో ఈశ్వరా ఆశ్రమం నిర్మించిన స్థలంలో ఈ సేవలు అందిస్తున్నట్లు సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ సేవ ఈశ్వర కృప వల్ల సేవచేసే భాగ్యం లభించ్చినట్లు పేర్కొన్నారు. అన్నీ రాష్ట్రాల కు సంబంధించిన సంప్రదాయవంట కాలూ చేసి అందరికి నెల్లూరు వంటలు రుచి చూపిస్తున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం కలిపి రోజు 10వేల మందికి అన్న ప్రసాదం వితరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన భక్త బృందం చేస్తున్న సేవలుకు పలువురు ప్రశంసలు అందచేశారు.







సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళి : పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో డైకాస్ రోడ్డులో మాజీమంత్రి స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి తృతీయ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం హాజరై గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేకపాటి గౌతమ్ రెడ్డి మంత్రిగా ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు మేకపాటి రాజమోహన్ రెడ్డిని కలిసి గౌతమ్‌రెడ్డి జ్ఞాపకాలను చంద్రశేఖర్ రెడ్డి గుర్తుచేసుకున్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఫిబ్రవరి 21 శుక్రవారం సందర్భంగా శ్రీ అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో విశేషంగా రాహుకాల పూజలు, రాహుకాల దీపాలు చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకొని ఉచిత ప్రసాద వినియోగ బెల్లం పొంగలి స్వీకరించుట జరిగింది. అనంతరం సాయంత్రం 6గంటలకు వేద పారాయణం 6.30 గంటలకు సంధ్యమేళం రాత్రి 7.80 గంటలకు కుంభ హారతులు, 8.00 గంటలకు పల్లకీ సేవ కార్యక్రమం జరిగింది.

## నేడు మంత్రులు ఆనం, నాదెండ్ల సంగంలో పర్యటన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంగంలో ఈనెల 22వ తేదీ శనివారం స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పౌరసరఫాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌లు పర్యటించనున్నారని ఆనం కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9గంటలకు మంత్రులు రామనారాయణరెడ్డి, మనోహర్‌లు సంగంకు విచ్చేస్తార ని, అక్కడ సొసైటి భవనాలను ప్రారంభిస్తారని, అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారని వారు తెలిపారు. అక్కడే రైతులతో ముఖా ముఖి కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమానికి రైతులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని వారు కోరారు.